క్లుప్తంగా

నేడు 'నిరసన జ్వాలలు' పుస్తకావిష్కరణ

హన్మకొండ కల్చరల్: వరంగల్ రచయితల సంఘం 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ రచయితల సంఘం ప్రచురించిన బిల్కిస్‌బానో, ఇంద్రకుమార్ మేఘ్వాల్‌ల సంఘీభావ రచనలు 'నిరసన జ్వాలలు' పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం సాయంత్రం నిర్వహించనున్నట్లు వరంగల్ రచయితల సంఘం అధ్యక్షుడు నల్లెల రాజయ్య, ప్రధాన కార్యదర్శి దండ్రె రాజమౌళి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాహితీవేత్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు అమృతోత్సవం

విద్యారణ్యపురి: నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాలను పురస్కరించుకొని గురువారం సాయంత్రం హనుమకొండ బాలసముద్రంలోని సామ జగన్మోహన్ స్మారక భవనంలో ప్రతిష్టిత వ్యక్తుల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఉత్సవ సమితి ఆర్గనైజర్లు మంద శ్రీనివాస్, సముద్రాల కాంతారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ సాహిత్య పరిషత్ తెలంగాణ అధ్యక్షుడు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ప్రధాన వక్తగా పాల్గొంటారని తెలిపారు.

'ఇంటింటికి సీపీఐ' వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

న్యూశాయంపేట: ఈనెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటింటికి సీపీఐ కార్యక్రమ వాల్‌పోస్టర్లను హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు టి.శ్రీనివాస్‌రావు, నాయకులు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేశ్, సభ్యులు మునగాల భిక్షపతి, మాలోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని తెలుగు విభాగం పరిశోధకుడు లక్ష్మీనర్సింహకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. తెలుగు దినపత్రికలు – సాహిత్య అంశాలు అధ్యయనం 2005 – 2015 వరకు అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి లక్ష్మీనర్సింహకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. తెలుగు విభాగం ప్రొఫెసర్ ఏ.జ్యోతి పర్యవేక్షణలో లక్ష్మీనర్సింహం తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

ఉద్యోగాలు పొందిన విద్యార్థినులకు సన్మానం



విద్యార్థినులను సన్మానిస్తున్న యాజమాన్యం

నయీంనగర్: నగరంలోని నయీంనగర్ గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన 53మంది విద్యార్థినులు పలు ఎంఎన్‌సీ కంపెనీల్లో ఉద్యోగాలు పొందారు. ఈమేరకు కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో వారిని బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ జి.వేణుమాధవ్ మాట్లాడుతూ మొదటి సంవత్సరం నుంచే ఉద్యోగాలు సాధించడానికి కావాల్సిన నైపుణ్యతను అందిస్తున్నట్లు వివరించారు. డైరెక్టర్ శ్రీధర్, ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ పట్టుదల, కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు.

మసీదు ఇమామ్‌కు బైక్ వితరణ

న్యూశాయంపేట: హనుమకొండ జూలైవాడలోని ఖుబాకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాసిత్‌నగర్ ఆధ్వర్యంలో మసీదు ఇమామ్‌కు బైక్‌ను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మసూద్‌మిర్జా, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తకు అండగా బీఆర్‌ఎస్



సమావేశానికి హాజరైన కార్యకర్తలు

ఖిలా వరంగల్: ప్రతీ కార్యకర్తకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి అన్నారు. శివనగర్‌లోని బీఆర్‌ఎస్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్నాహక సమావేశం బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పగడాల సతీష్, డివిజన్ ఇన్‌చార్జ్ పోతు కుమారస్వామి, కలకొండ అభిలాష్, నూతన రెడ్డి, మంచాల కృష్ణమూర్తి, వాడిక విద్యాసాగర్, అక్షిత పాల్గొన్నారు.

వరంగల్ జిల్లాలో 'లైబ్రరీ కార్నర్స్'

- జిల్లాలోని 144 పాఠశాలల్లో ఏర్పాటుకు అనుమతి
- విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు దోహదం
- ప్రతీ తరగతికి లైబ్రరీ పీరియడ్ అదనం



రాయపర్తి మండలం కొత్తూరు ఎంపీపీఎస్‌లోని లైబ్రరీ

కాళోజీ సెంటర్: తొలిమెట్టు (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలతో పాటు తరగతి సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో లైబ్రరీ కార్నర్ తప్పనిసరి చేస్తూ రాష్ట్ర విద్యాశాఖ, సమగ్ర శిక్ష చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలోని 144 పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు అనుమతి లభించింది. ఇప్పటికే మన ఊరు మన బడిలో భాగంగా మొదటి దశలో 223 పాఠశాలలోని మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు చేపట్టి కొన్ని పాఠశాలల్లో చిన్న చిన్న మరమ్మతులు, పెయింట్ తదితర పనులు పూర్తి చేసి సిద్ధంగా ఉన్నాయి. మరికొన్ని పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయి. అయితే తొలిమెట్‌ట్ కార్యక్రమంలో భాగంగా లైబ్రరీ పీరియడ్ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

పలు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాలు

జిల్లాలోని 13 మండలాల పరిధిలోని పలు పాఠశాలల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేశారు. అందులో గ్రేటర్ వరంగల్ పరిధిలోని గీసుగొండ 8 పాఠశాలలు, ఖిలావరంగల్ 9 వరంగల్ మండల పరిధిలో 11 పాఠశాలలు ఉండగా, మిగతావి వివిధ మండలాల్లో ఉన్నాయి.

లైబ్రరీ కార్నర్స్ ఏర్పాటు చేశాం..



ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలు తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా జిల్లాలోని 144 పాఠశాలల్లో లైబ్రరీ కార్నర్స్‌కు సిద్ధం చేశాం. త్వరలో ప్రారంభిస్తాం.

– డి.వాసంతి, జిల్లా విద్యాశాఖ అధికారి

పఠనాసక్తికి దోహదం



విద్యార్థులకు పఠనాసక్తి పెంపొందించడానికి గ్రంథాలయాలు దోహద పడతాయి. ప్రతీ తరగతికి లైబ్రరీ పీరియడ్ అదనం చేస్తూ నిర్ణయించాం.

–మాలోతు సారయ్య, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి

డ్రాయింగ్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థినులతో ఆర్ట్ టీచర్

న్యూశాయంపేట: వరంగల్ శంభునిపేట దూపకుంట రోడ్డులోని మైనార్టీ బాలికల గురుకులం విద్యార్థులు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) డ్రాయింగ్‌లో ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారు. ఈమేరకు పదవ తరగతి విద్యార్థులు అరుంధతి, స్వాతిప్రియ, సాత్విక, సంధ్య, ఫర్హానా, సల్మానిఖత్, పూజిత, హాజీరా ఫాతిమా, స్ఫూర్తి నయనా (ఇంటర్) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డీఎండబ్ల్యూ కె.విక్రమ్‌కుమార్, ఆర్‌ఎల్‌సి శ్రీపాల, ప్రిన్సిపాల్ మాధవి, ఆర్ట్ టీచర్ మాలతి అభినందించారు. ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు సన్మానం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు

హన్మకొండ: హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు. ఈనెల 18న జరిగిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ పాల్గొన్న సందర్భంగా కలెక్టరేట్‌లో ఆమెను బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో టీజీఓ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ జగన్మోహన్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు దాసరి మురళీధర్ రెడ్డి, అసోసియేషన్ నాయకులు వెంకన్న, ఫణి కుమార్, రాజేష్ కుమార్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

నగరంలో మొక్కలకు రక్షణేది?

- పశువులు మేస్తున్నా పట్టింపేది?



మొక్కలను తింటున్న మేకలు

హన్మకొండ: నగర సుందరీకరణకు ప్రాధాన్యం ఇస్తున్న వరంగల్ మహానగర పాలక సంస్థ.. పచ్చదనాన్ని కాపాడంలో వైఫల్యం చెందుతోంది. సుందరీకరణలో భాగంగా ప్రధాన రోడ్లలో డివైడర్లు నిర్మించి వాటి మధ్యలో చెట్లు, పూల మొక్కలను పెంచుతున్న తీరు బాగానే ఉన్నా వాటి రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆశించిన లక్ష్యం నెరవేరడం లేదని నగరవాసులు విమర్శిస్తున్నారు. హనుమకొండలోని అంబేడ్కర్ భవన్ రోడ్డులో డివైడర్ మధ్యలో నాటిన మొక్కలకు రక్షణ కల్పించకపోవడంతో అవి ఆవులు, మేకల పాలవుతున్నాయి. మొక్కలను వంచి తినే క్రమంలో మొక్కలు విరిగిపోతున్నాయి. హనుమకొండ అంబేడ్కర్ భవన్ రోడ్డులో గాంధీనగర్ ఆర్చి ఎదురుగా మేకలు బుధవారం మొక్కల ఆకులు తిన్నాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బంజరదొడ్లు ఏర్పాటు చేసి నగరంలో రోడ్లపై పశువులు, మేకలు తిరగకుండా అరికట్టాలని ప్రజలు సూచిస్తున్నారు.

ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావుకు జాతీయ పురస్కారం



కేయూ క్యాంపస్: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారానికి కేయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ప్రొఫెసర్ పెద్దమళ్ల శ్రీనివాస్‌రావు ఎంపికయ్యారు. ఏపీ విశాఖపట్నంలోని పలు రంగాలకు చెందిన ప్రతిభావంతులకు ప్రతి ఏడాది పురస్కారాలను అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య అందజేస్తోంది. ఈసారి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారానికి శ్రీనివాస్‌రావు ఎంపికైనట్లు వ్యవస్థాపక జాతీయ కార్యదర్శి డాక్టర్ గణగళ్ల విజయకుమార్ తెలిపారు. ఈనెల 24న హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న కార్యక్రమంలో పురస్కారాలు అందజేయనున్నట్లు వివరించారు.

సన్‌షైన్ ప్లే స్కూల్‌లో స్నాతకోత్సవం



స్నాతకోత్సవంలో సుధాకర్‌రెడ్డి, వసంత, గుప్తా

హన్మకొండ: హనుమకొండ భవానినగర్‌లోని సన్‌షైన్ ప్లే స్కూల్‌లో బుధవారం స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బలగం సినిమా నటుడు సుధాకర్‌రెడ్డి (కొమురయ్య పాత్రధారి), స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత ముఖ్యఅతిథులుగా పాల్గొని యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకు పట్టాలిచ్చినట్లుగా చిన్న పిల్లలకు ఇప్పటినుంచే స్నాతకోత్సవాల వంటివి నిర్వహిస్తే వారిలో చదువుకోవాలనే ఆసక్తి పెరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గుజ్జుల మహేందర్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ నరేష్‌గుప్తా, ఉపాధ్యాయులు శ్రీలేఖ, సునీత, రమ్య, సునీత, శిల్ప, కుసుమ, మాధవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి



సభ్యత్వం అందజేస్తున్న ప్రకాశ్‌గౌడ్

కాశిబుగ్గ / కాళోజీ సెంటర్ : ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను వెంటనే చేపట్టాలని జీటీఏ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి ప్రకాష్‌గౌడ్ డిమాండ్ చేశారు. 18వ డివిజన్ ప్రతాప్‌నగర్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(జీటీఏ) జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు లేక పాఠశాలలో పర్యవేక్షణ లోపించి విద్యావ్యవస్థకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ప్రభావం విద్యార్థుల అభ్యాసనంపై పడుతోందని వాపోయారు. అలాగే, ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. సమావేశంలో కార్యదర్శి వీరాచారి, కోటేశ్వర్, రవి, బుచ్చిరెడ్డి, గంగాధర్, భిక్షపతి, కిరణ్ పాల్గొన్నారు.

అన్ని మతాలకు ప్రాధాన్యం



హసన్‌పర్తి: అన్ని మతాలకు తెలంగాణ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. రంజాన్‌ను పురస్కరించుకుని ఎర్రగట్టు సమీపంలోని బాలాజీ గార్డెన్‌లో ముస్లింలకు కానుకలు, ఇఫ్తార్ విందును బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి సర్కారు పెద్ద పీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు రేనుకుంట్ల సునీత, తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, కార్పొరేటర్ సునీల్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్‌బిలాల్, తదితరులు పాల్గొన్నారు.

54 డివిజన్‌లో..

నయీంనగర్: నగరంలోని 54 డివిజన్ షైన్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్, 54, 6వ డివిజన్ల కార్పొరేటర్లు గుంటి రజితశ్రీనివాస్, చెన్నం మధు, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

రంగంపేటలో..

రామన్నపేట: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని రంగంపేటలో డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో అందరిని కలుసుకోవడం శుభపరిణామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్ల శ్రీను, కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయశ్రీ, నాయకులు భాస్కర్, ఇస్మాయిల్, సయ్యద్, అజగత్ ఆలీ, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పార్టీని బలోపేతం చేయండి



మాట్లాడుతున్న కొండేటి శ్రీధర్

హసన్‌పర్తి: బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పిలుపునిచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 55వ డివిజన్‌లో బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని సూచించారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు బూర సురేందర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు శ్రవణ్, వినీత్, శివకుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చైల్డ్ లేబర్ కేసు కొట్టివేత

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లో నమోదైన చైల్డ్ లేబర్ యాక్ట్ కేసును బుధవారం కొట్టివేశారు. కాజీపేట రైల్వే ఫుడ్‌స్టాల్ కాంట్రాక్టర్ కె.కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం 2017వ సంవత్సరంలో కాజీపేట రైల్వే ప్లాట్‌ఫాంపై బాల కార్మికులతో తినుబండారాలు అమ్మిస్తున్నారని చైల్డ్ లేబర్ యాక్ట్ కింద కృష్ణపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. కేసులో నేరం రుజువు కాకపోవడంతో కేసును హనుమకొండ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కొట్టివేసినట్లు కృష్ణ తెలిపారు.

ఏపీఎంకు నోటీసులు?

హసన్‌పర్తి: నాగారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న వివాదాన్ని అధికారులు సీరియస్‌గా పరిగణించారు. ఈమేరకు ఏపీఎంకు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. 'కమీషన్ ఇస్తేనే చెక్కు' అనే కథనం 'సాక్షి'లో ఇటీవల ప్రచురితమైంది. దాంతో ఆ శాఖ అధికారులు స్పందించారు. ఎనిమిది నెలలుగా చెక్కు ఇవ్వకుండా ఎందుకు పెండింగ్ పెట్టారనే విషయంపై ఆరా తీసినట్లు తెలిసింది. వారం రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నట్లు సమాచారం. కాగా, నోటీసు అందుకున్న ఏపీఎం.. సదరు మహిళా సంఘాల నాయకులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది.

నేటి నుంచి బూస్టర్ డోస్

గీసుకొండ: వరంగల్ జిల్లాలో కరోనా టీకాలను గురువారం నుంచి అందుబాటులోకి తెస్తున్నారు. జిల్లాలోని మొత్తం 14 పీహెచ్‌సీలు, 7 యూపీహెచ్‌సీలలో కరోనా బూస్టర్ డోస్‌ను అర్హులైన వారికి ఇవ్వనున్నారు. ఈ మేరకు బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి 10 వేల డోస్‌ల కార్బేవ్యాక్స్ వ్యాక్సిన్‌ను తెప్పించినట్లు డీఐఓ డాక్టర్ చల్లా మధుసూదన్ తెలిపారు. మొదటి, రెండు డోస్‌లు కోవిషీల్డ్, కోవాగ్జిన్ తీసుకున్న వారు ఆరు నెలల వ్యవధిలో కార్బేవ్యాక్స్‌ను బూస్టర్ డోస్‌గా తీసుకోవాలన్నారు. అలాగే 12–14 ఏళ్ల వయస్సు ఉన్న వారిలో ఇప్పటికే కొందరు ఈ రకం టీకాను మొదటి డోస్‌గా తీసుకున్నారని, వారికి రెండో డోస్‌గా కార్బేవ్యాక్స్‌ను వేస్తారని వివరించారు.

స్వధార్ ఆశ్రమానికి బియ్యం అందజేత



ఆశ్రమానికి బియ్యం అందిస్తున్న అనితారెడ్డి

హన్మకొండ: హనుమకొండ కేఎల్ఎన్‌రెడ్డి కాలనీలోని స్వధార్ ఆశ్రమానికి నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు కరుకాల అనితారెడ్డి రెండు బస్తాల బియ్యం అందించారు. అంతకముందు ఆశ్రమంలో వినియోగదారుల చట్టం, హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. వస్తువులు కొనుగోలు చేసిన వెంటనే రసీదుతో పాటు గ్యారంటీ, వారంటీ కార్డులు తీసుకోవాలని సూచించారు. అలాగే, మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో స్వధార్ ఆశ్రమ ఇన్‌చార్జ్ శైలజ, సిబ్బంది ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

నియామక ఉత్తర్వులు లేకుండా ఎలా చేశారు?

ఐనవోలు: ఐలోని మల్లికార్జున స్వామి ఆలయానికి ధర్మకర్తల మండలి నియామక ఉత్తర్వులు అధికారికంగా లేకుండా ప్రమాణ స్వీకారం ఎలా చేయించారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ ఎండోమెంట్ అధికారులను ప్రశ్నించారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ దేవాలయంలో దైవ కార్యక్రమాలు, జాతర సమయం ముగిసినప్పటికీ ఆగమేఘాల మీద ఎలాంటి ఉత్తర్వులు లేకుండా ఆలయ కమిటీని పునరుద్దరించాల్సిన అవసరం ఏముందని విమర్శించారు. హైకోర్టు తీర్పు కమిటీకి అనుకూలంగా వచ్చినప్పటికీ ఎండోమెంట్ అధికారులు ప్రొసీజర్ ఫాలో కాకుండా అధికార పార్టీ వలలో పడ్డారని ఆరోపించారు. అధికారులెప్పుడూ రాజకీయ నాయకులు విసిరిన వలలో పడ కూడదని హితవు పలికారు. రాజకీయాలకు అడ్డుకట్ట వేసి పారదర్శకంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఆలయ ఈఓకు లేదా అని ప్రశ్నించారు. ఈ అంశాపై ఉన్నతాధికార్లకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

మెట్టుగుట్ట ఆలయ సందర్శన



మ్యాపును పరిశీలిస్తున్న అధికారులు

మడికొండ: మడికొండలోని మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దేవాదాయ – ధర్మదాయశాఖ అధికారులు బుధవారం సందర్శించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం మెట్టుగుట్టపై చేపట్టనున్న ఆలయ ప్రాకారాలు, రాజగోపురాల నిర్మాణాల మ్యాపును పరిశీలించి కాంట్రాక్టర్, ఆలయ కార్యనిర్వాహణాధికారికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో దేవాదాయ, ధర్మదాయ శాఖ హైదరాబాద్ ప్రధాన కార్యాలయ అధికారులు శ్రీవల్లి నాయగం – స్థపతి, పర్యవేక్షక ఇంజనీర్, సహాయక స్థపతి మల్లికార్జున్‌రెడ్డి, వరంగల్ ఉప కార్యనిర్వహక ఇంజనీర్ రమేష్, సహాయక ఇంజనీర్ చందర్, ఆలయ కార్యనిర్వాహక అధికారి శేషుభారతి, ఆలయ చైర్మన్ దువ్వ నవీన్, అర్చకులు విష్ణువర్ధనాచార్యులు, సత్యనారాయణ శర్మ, ధర్మకర్తలు భూపాల్‌రెడ్డి, ప్రభాకర్, కుమారస్వామి, ఓర్సు రాజు, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పద్మశాలి సంఘాన్ని బహిష్కరించండి



మాట్లాడుతున్న కందకట్ల స్వామి

హన్మకొండ చౌరస్తా: రాజకీయ లబ్ధి, వ్యాపార దృక్పథం, ధనాపేక్షే ధ్యేయంగా పనిచేస్తూ, కుల ఐక్యతను దెబ్బతీస్తున్న తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘాన్ని కుల బాంధవులు బహిష్కరించాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందకట్ల స్వామి విజ్ఞప్తి చేశారు. హనుమకొండలోని సంఘం కార్యాలయంలో అఖిల భారత పద్మశాలి సంఘం ముఖ్య నాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సభ్యత్వం పేరుతో డబ్బులు వసూలు చేయడానికి ఎవరైనా వస్తే నిలదీయాలని సూచించారు. అశాస్త్రీయంగా వేసిన జిల్లా, మండల, డివిజన్ కమిటీలన్నింటిని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో త్వరలో మార్గదర్శకాల ప్రకారం నూతన కమిటీలను వేయనున్నట్లు వివరించారు. మేయర్ గుండు సుధారాణి నేతృత్వంలో హనుమకొండలోని చింతగట్టు క్యాంప్ సమీపంలో ప్రభుత్వం రెండెకరాల స్థలాన్ని కేటాయించిందని గుర్తుచేశారు. త్వరలోనే సంఘం భవన నిర్మాణం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మచ్చ ప్రభాకర్‌రావును నియమించినట్లు పేర్కొన్నారు. మే నెలలో హైదరాబాద్‌లో పద్మశాలి గర్జన నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం, రాష్ట్ర కార్యదర్శి తౌటం రవీందర్, నాయకులు పోరండ్ల రమేష్, కోడం సతీష్‌బాబు, కుసుమ శ్యాంసుందర్, కేదాసు వెంకన్న, మామిడాల సురేందర్, వేముల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

25న నియోజకవర్గ స్థాయి ప్లీనరీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

హసన్‌పర్తి: ఈనెల 25న వర్ధన్నపేటలో నియోజకవర్గ స్థాయి ప్లీనరీ నిర్వహించనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. నగరంలోని అభిరాం గార్డెన్‌లో అన్ని మండలాలు, డివిజన్ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ, మండల పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, జెడ్పీటీసీలు, మండల సమన్వయ కమిటీ సభ్యులకు ప్రవేశం ఉంటుందని అన్నారు. 3వేల మంది ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు వివరించారు. సమావేశానికి హాజరయ్యే సభ్యులు విధిగా గులాబీరంగు యూనిఫాంతో రావాలని సూచించారు. మహిళలు గులాబీ రంగు చీరలు ధరించాలన్నారు. గ్రామగ్రామన పార్టీ జెండాలు ఎగురవేయాలని, 24వ తేదీలోపు జెండా గద్దెల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జెడ్పీటీసీ సభ్యులు సింగులాల్, భిక్షపతి, శ్రీరాములు, రేనుకుంట్ల సునీత, కార్పొరేటర్లు సునీల్, ఇండ్ల నాగేశ్వర్‌రావు, రాధికారెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు నరేడ్ల శ్రీధర్, పావుశెట్టి శ్రీధర్, మణీందర్‌నాథ్, ఆటికం రవీందర్, ఎరుకొండ శ్రీనివాస్, బండి రజనీకుమార్, మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, రాజునాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్లాత్ బ్యాగుల అందజేత



క్లాత్ సంచులతో విద్యార్థులు

విద్యారణ్యపురి: మాధవ స్మారక సమితి ఆధ్వర్యంలో హనుమకొండలోని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం క్లాత్ బ్యాగులను అందజేశారు. ప్లాస్టిక్ చేతి సంచుల వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కాకాజీకాలనీలోని మాధవ స్మారక సమితి.. కొంత కాలంగా పలు పాఠశాలల్లోని విద్యుర్థులకు క్లాత్ సంచులను అందజేస్తోంది. కార్యక్రమంలో కొత్తూరు పాఠశాల ఉపాధ్యాయులు ఉమేష్‌ఖన్నా, సుచరిత, పావని, సరళ, ప్రసాద్‌రావు, రాజేందర్, మాధవ స్మారక సమితి బాధ్యులు రాచకల్ల లక్ష్మణ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.